మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

- మంచినీటి రిజర్వాయర్ల ప్రారంభానికి ఏర్పాట్లు
- ప్రభుత్వ విప్ శ్రీనివాస్

భీమవరం: భీమవరం పట్టణ ప్రజల మంచినీటి అవసరాలను తీర్చిడానికి అమృత పథకంలో నిర్మించిన భారీ మంచినీటి రిజర్వాయర్ల ప్రారంభానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులపై మున్సిపల్, వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలోని 39 వార్డుల్లో గత నాలుగున్నరేళ్ల కాలంలో సుమారు రూ.100 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు చేశామన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ శ్రీనివాస్

పట్టణంలో ఏర్పాటుచేసిన వాటర్ ఫిల్టర్ మిషన్‌తో ప్రజలకు ఒకే సమయంలో తాగునీటిని అందించడానికి వీలు కలుగుతుందని చెప్పారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన సమయంలోనే పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి అనేక ప్రణాళికలు అమలు చేశానని గుర్తుచేశారు. పెరుగుతున్న పట్టణ జనాభాను దృష్టిలో పెట్టుకుని సేకరించిన 126 ఎకరాల భూమిలో 60 ఎకరాల్లో భారీ మంచినీటి చెరువు తవ్వించినట్టు చెప్పారు. ప్రస్తుతం 2053 సంవత్సరానికి పట్టణంలో పెరిగే జనాభా అవసరాలకు అనుగుణంగా రూ.48 కోట్ల వ్యయంతో ఏపీ ప్రాంతాల్లో ఓహెచ్ఆర్‌లు నిర్మించాలి, అదనపు పైపులైన్ విస్తరణకు ప్రత్యేక డిజైన్‌ను తయారు చేయిస్తున్నట్టు శ్రీనివాస్ తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తోన్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు కళ్లెదుటే స్పష్టంగా కనిపిస్తుండడంతో ప్రతిపక్ష టీడీపీ, జనసేన పార్టీలు ప్రజలను మోసం చేయడానికి ఎన్ని హామీలను ఇచ్చినా విశ్వసించే పరిస్థితి లేదని అన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల తదితరులు పాల్గొన్నారు.

రూ.వంద కోట్లతో రహదారుల ఆధునికీకరణ

- డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు
- గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఉండి: నియోజకవర్గంలో సుమారు రూ.వంద కోట్లతో రోడ్ల ఆధునికీకరణ పనులు ప్రారంభమైనట్లు డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. మంగళవారం మండలంలోని చిలుకూరులో సీఎం జగన్ కేటాయించిన ప్రత్యేక నిధులు రూ.కోటితో నిర్మాణం చేపడుతున్న ఆర్అండ్‌బీ రోడ్డుకు సర్పంచ్ ముదునూరి వెంకటసోమరాజు ఆధ్వర్యంలో ఆయన భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని దాదాపుగా అన్ని రోడ్ల నిర్మాణానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్టు తెలిపారు. ,పెదకాపవరం, పాములపర్రు, చినమిల్లిపాడు, అజ్జమూరు వరకు సుమారు రూ.70 కోట్లతో పనులు చేపట్టినట్లు తెలిపారు. మహదేవపట్నం ఆర్అండ్‌బీ రోడ్డు రూ.2 కోట్లతో, కవిటంపాకల, మాలవానితిప్ప తదితర రోడ్ల నిర్మాణం చేస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలోని రోడ్ల స్థితిగతులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే ఆయన స్పందించి నిధులు కేటాయించినట్టు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యనిస్తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగుతోందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మళ్లీ గెలవడం ఖాయమని, ఉండిలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరవేయడం ఖాయమని పీవీఎల్ అన్నారు.


ఉండి: చిలుకూరు ఆర్అండ్‌బీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు


కాళ్ల: జక్కరం వద్ద రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న పీవీఎల్, సుబ్బరాజు, నాయకులు

ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గమహంకాళి, రాష్ట్ర జానపద కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, డీఎన్నార్ కళాశాల ఉపాధ్యక్షుడు చేకూరి శ్రీనివాసరాజు (బోసురాజు), రణస్తుల మహంకాళి, ఏఎంసీ చైర్మన్ నక్కా వెంకటేశ్వరరావు, బ్యాంక్ అధ్యక్షుడు పేరిచెర్ల సూర్యనారాయణరాజు, గ్రామపార్టీ అధ్యక్షుడు రుద్రరాజు పరమేశ్వరరాజు, ఎంపీటీసీ కరణం త్రిమూర్తులు, ముదునూరి సుబ్బరాజు, రుద్దరాజు లక్ష్మీవెంకటసత్యనారాయణరాజు, ముదునూరి సీతారామరాజు, జీ సుందర్‌కుమార్, వార్డు సభ్యులు, వలంటీర్లు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

రోడ్ల అభివృద్ధికి సీఎం జగన్ ప్రత్యేక చర్యలు

కాళ్ల: రహదారుల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు తెలిపారు. కాళ్ల మండలం జక్కరంలో రహదారి అభివృద్ధి పనులకు ఆయన మంగళవారం భూమి పూజ కార్యక్రమాన్ని చేశారు. ముఖ్యమంత్రి ప్రత్యేక నిధులు రూ.1.76 కోట్లతో జక్కరం నుంచి ఎల్ఎన్‌పురం వరకు రహదారి నిర్మాణానికి పీవీఎల్ నరసింహరాజు, గాదిరాజు సుబ్బరాజు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళ్ల మండలంలో జక్కరం నుంచి ఎల్ఎన్‌పురం వరకు రూ.1.76 కోట్లతో నిధులతో రహదారి నిర్మాణం, ఉండి మండలంలో ఉండి బస్టాండ్ నుంచి వాంద్రమ్ వరకు రూ.కోటి నిధులతో రహదారుల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అనంతరం రహదారి నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గాదిరాజు సుబ్బరాజు, జెడ్పీటీసీ పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, కోపల్లె సొసైటీ అధ్యక్షుడు వేగేశ్న జయరామ కృష్ణంరాజు, బొండాడ, బొండాడ పేట, ఎల్ఎన్ పురం, మాలవానితిప్ప గ్రామాల సర్పంచులు మన్నే నాగరాజు, గోళ్ళ సత్యనారాయణ, తానంకి నాగరాజు, సాగిరాజు సుబ్బరాజు, జక్కరం, బొండాడ ఎంపీటీసీలు వేగేశ్న సూర్యనారాయణ రాజు, మన్నే శ్రీనివాస్,వేగేశ్న రంగరాజు, పెనుమత్స రంగరాజు, బరోడా బ్యాంక్ కృష్ణంరాజు, కట్టా వెంకట్రావు, మందపాటి రవి, కట్టా సుబ్బయ్య పార్టీ నాయకులు పెనుమత్స దుర్గాప్రసాద్ రాజు, కార్యకర్తలు, ఆర్అండ్‌బీ అధికారులు పాల్గొన్నారు.

జేసీని కలిసిన ఆహార కమిషన్ సభ్యులు

భీమవరం (ప్రకాశంచౌక్): జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్‌సుందర్‌రెడ్డిని తన చాంబర్‌లో మంగళవారం రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఇండెల లక్ష్మీరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. పూలమొక్కను అందజేశారు. సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహార కమిషన్ సభ్యులు లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ సోమవారం జిల్లాలోని పాలకొల్లు మండలం లంకలకోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సివిల్ సప్లయీస్ గోదాము, నరసాపురం మండలం రుస్తుంబాద మున్సిపల్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, లింగబోయినచర్ల డాక్టరు బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలల్లో తనిఖీ చేశామన్నారు. భోజన వసతి, శానిటేషన్, విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించామని, సివిల్ సప్లయీస్ గోదాములో స్టాకు, రిజిస్టర్లను పరిశీలించామని జేసీకి లక్ష్మీరెడ్డి వివరించారు. సమావేశంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాద్, డీఎస్‌ఓ ఎస్ సరోజ, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కేసీహెచ్ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.


జేసీ రామ సుందర్‌రెడ్డితో మాట్లాడుతున్న రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు లక్ష్మీరెడ్డి

క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలి

భీమవరం (ప్రకాశంచౌక్): రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు ఈ.లక్ష్మీరెడ్డి ఆహార సంబంధ శాఖల పనితీరుపై జిల్లాలో క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆయా శాఖాధికారులతో సమావేశం నిర్వహించారు. వైద్యారోగ్య, స్త్రీ శిశు సంక్షేమ, మధ్యాహ్న భోజన, విద్యా, పౌరసరఫరాల శాఖలకు పలు సూచనలు చేశారు. అధికారులు తరచూ క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డి.శివ రామ ప్రసాద్, ఎ.సరోజిని, రవిశంకర్, కె.శోభా రాణి, గణపతిరావు, డి.పుష్పరాణి, కె.కృష్ణారావు, జి.చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

భీమవరం అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ నాయకత్వంలో గత నాలుగున్నరేళ్లలో గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పాలన సాగుతోందని ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. భీమవరం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ పేరిచర్ల అధ్యక్షత వహించి మాట్లాడారు. గ్రామాల్లో సచివాలయ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులకు ఇంటి ముంగటకే సంక్షేమ పథకాలను అందిస్తున్నారని వివరించారు. రైతుల కోసం గ్రామాల్లో ఆర్‌బీకే సెంటర్లు నిర్మించారని, ప్రజలకు విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్లు, ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్, జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా వైద్యం అందిస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే శ్రీనివాస్ మండలంలో నాడు నేడు పథకంలో రూ.21 కోట్లుతో సర్కారు పాఠశాలలు అభివృద్ధి చేశారని తెలిపారు. తాడేరు వద్ద గునుపూడి సౌత్‌పై రూ.2.30 కోట్లతో వంతెన నిర్మించారని, భీమవరం జిల్లా కేంద్రం తీసుకురావడానికి మంత్రి పదవిని త్యాగం చేశారని చెప్పారు. సుమారు 12 వేల మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చారని, ఇప్పటికే కొందరు ఇళ్లు నిర్మించుకుని ఉంటున్నారని తెలిపారు. 100 పడకల ఆస్పత్రి నిర్మాణ పనులు శరవేగంగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. గ్రామాల్లో రోడ్లు, డ్రెయినేజీలతోపాటు, జలజీవన్ మిషన్ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వివరించారు. రవాణా శాఖ, మత్స్యశాఖ అధికారుల శాఖలతీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలం, అర్బన్ 558 రేషన్ కార్డులు మంజూరైనట్టు తహసీల్దార్ వై.రవికుమార్ తెలిపారు. మండలంలో 19 జగనన్న హౌసింగ్ లేవుట్లకు 17 లేఅవుట్లు ఇళ్ల నిర్మాణానికి సిద్ధంగా ఉన్నాయని, 1795 ఇళ్ల నిర్మాణాలకు 1195 ఇళ్లు బేస్‌మెంట్ నుంచి పూర్తిస్థాయిలో నిర్మించుకున్నారని హౌసింగ్ ఏఈ శశికుమార్ వివరించారు. సార్వాలో 5,960 ఎకరాల్లో 9 వేల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని ఆర్బీకే సెంటర్ల ద్వారా కొనుగోలు చేశామని, సార్వాలో తుపాను ధాటికి 1800 ఎకరాల్లో పంట దెబ్బతిందని రూ.కోటి 30 లక్షల నష్టం వాటిల్లిదని ఉన్నతాధికారులకు నివేదించామని ఏఓ నిమ్మల శ్రీనివాస్ తెలిపారు. మండలంలో రక్షిత మంచినీటి చెరువుల వద్ద ఫిల్టర్ బెడ్‌లు, ఓహెచ్ఆర్ తదితర 23 పనుల్లో 14 పనులు పూర్తయ్యాయని, జలజీవన్ ద్వారా రూ.23 కోట్లుతో పైపులైన్ పనులు చేస్తున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ దుర్గరావు చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ద్వారా అందించే వైద్య సేవలను గొల్లవానితిప్ప పీహెచ్‌సీ వైద్యాధికారి అరుణ రాణి వివరించారు. రోజుకి పీహెచ్‌సీకి 80 మంది ఔట్ పేషెంట్లు వస్తున్నారని తెలిపారు. విద్యుత్ శాఖ ఏఈ నరసయ్య, ఇరిగేషన్ ఏఈ ప్రసాదరాజు, విద్యాశాఖ వేంద్ర వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో అభివృద్ధి పనులను వివరించారు. సమావేశంలో ఎంపీడీఓ కె.వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ తిరుమాని గంగా భవాని, కో ఆప్షన్ సభ్యుడు బద్దా శాంతారామ్, సర్పంచ్‌లు కోళ్ల బాలకృష్ణ, జల్లా కొండయ్య, కేతా నాగబాబు, ఆరేటి పెద్దబ్బు, ఒడుగు ముత్యాలరావు, ఎంపీటీసీలు బొమ్మిడి కొండరాజు, వీరవల్లి శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పేరిచర్ల

ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా సీఎం జగన్ కృషి

ఉండి: ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గమహంకాళి అన్నారు. మంగళవారం మండలంలోని అర్తమూరులో జగనన్న ఆరోగ్యసురక్ష ఫేజ్ -2 ఆరోగ్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ప్రజలకు వైద్య సేవలు మరింతగా చేరువయ్యాయని అన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు ఆరోగ్యం భరోసా లభించిందన్నారు. గతంలో ఆరోగ్యశ్రీలో రూ.5 లక్షల పరిమితి ఉండేదని ఇప్పుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దానిని రూ.25 లక్షల వరకు పెంచారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా అండగా ఉండి ఆయనను ఆశీర్వదించాలని అన్నారు. సర్పంచ్ యేసు, గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వజ్రం, ఎంపీడీవో కే కొండలరావు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


అర్తమూరులో ఆరోగ్యసురక్ష క్యాంపును ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

అందుబాటు ధరల్లో జనరిక్ మందులు

ఆకివీడు : వైద్యం సేవలతోపాటు మందుల ధరలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో ఉంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింహరాజు చెప్పారు. స్థానిక రూరల్ బ్యాంక్ (సొసైటీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జనరిక్ మందుల షాపును మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని చెప్పారు. ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధి పథకంలో భాగంగా జిల్లాలోని ఐదు సొసైటీల్లో జనరిక్ మందుల షాపుల ఏర్పాటుకు అనుమతి మంజూరయ్యాయని తెలిపారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యులు ఎంవీ.సూర్యనారాయణ, డాక్టర్ పీటీ.ప్రతాప్‌కుమార్ మాట్లాడుతూ నాణ్యత, ప్రమాణాలతో తక్కువ ధరకు లభించే జనరిక్ మందులను ప్రతి ఒక్కరూ వాడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి త్రిసభ్య కమిటీ అధ్యక్షుడు కేశిరెడ్డి మురళి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ జామి హైమావతి, విప్ పడాల శ్రీనివాసరెడ్డి, వైస్‌చైర్మన్ వంగా జ్యోత్స్న, జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు, నంద్యాల సీతారామయ్య, మోటుపల్లి గంగాధరరావు, అంబటి రమేష్, శిరపు శ్రీనివాస్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమాతో బాధిత కుటుంబాలకు భరోసా

ఉండి: రాష్ట్ర ప్రభుత్వం సీయం జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అందిస్తున్న వైఎస్సార్ బీమా బాధిత కుటుంబాలకు ఎంతో అండదండలుగా ఉంటుందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. మంగళవారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మండలంలోని చెరుకువాడలో గతేడాది నవంబర్‌లో ప్రమాదవశాత్తు చెరువులో పడి చనిపోయిన సైదు ఏసు కుటుంబానికి రూ.5 లక్షలు, సాధారణ మరణం పొందిన చెన్నూరి వెంకటేశ్వరరావు కుటుంబానికి రూ.లక్ష చెక్కులను పంపిణీ చేసారు. చెరుకువాడలో గతంలో కురిటిపాటి రమాదేశి, యాళ్ల రాజు కుటుంబాలకు రూ.లక్ష చొప్పున చెక్కులు అందించామని పీవీఎల్ అన్నారు. సర్పంచ్ కొండవేటి సాంబశివరావు (శివయ్య), ఏఎంసీ డైరెక్టర్ బొడ్డు నాగన్న తదితర వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.


రూరల్ బ్యాంక్ (సొసైటీ) వద్ద జనరిక్ మందుల షాపును ప్రారంభించిన డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు తరలిరండి

భీమవరం: విజయవాడ పీడబ్ల్యూ గ్రౌండ్‌లో ఈ నెల 19న నిర్వహించే భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు అంబేడ్కర్‌వాదులు, మానవతావాదులు, దళిత బహుజన సంఘాల నాయకులంతా హాజరుకావాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చీకటిమిల్లి మంగరాజు కోరారు. మంగళవారం భీమవరంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రూ.377 కోట్ల వ్యయంతో ఏర్పాటుచేసి అంబేడ్కర్ భారీ విగ్రహాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించి, ప్రజలకు అంకితం చేస్తారని చెప్పారు. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు ఆచంట, తిరువూరు సభలు జనంలేక వెలవెలబోయాయని ఆరోపించారు. ఇచ్చిన హామీల అమలు చేయని చంద్రబాబును ప్రజలు నమ్మేస్థితిలో లేరని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణాల పేదలంతా సీఎం జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించడం ఖాయమని వివరించారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పొన్నమండ బాలకృష్ణ, సీహెచ్ భరత్, బీర సునీల్‌బాబు, సీహెచ్ గోపి తదితరులు పాల్గొన్నారు.


భీమవరంలో మాట్లాడుతున్న మంగరాజు

కవితా రచన పోటీలు

భీమవరం: మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని సర్వోదయ మండలి ఆధ్వర్యంలో సీనియర్ రచయితలకు కవితా రచనల పోటీలు నిర్వహిస్తున్నట్లు సర్వోదయమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు మంగళవారం తెలిపారు. మనది గాంధేయం – రావాలి గాంధీయుగం అనే అంశంపై నిర్వహించే పోటీల్లో 25 ఏళ్ల వయస్సు నిండిన సీనియర్ రచయితలు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. రచనలు 40 పంక్తులకు మించకుండా డీటీపీ చేసి ఈనెల 25వ తేదీలోగా సర్వోదయ మండలి కార్యదర్శి, గాంధీ కస్తూరీబా భవనం, శ్రీరామపురం భీమవరం-2 చిరునామాకు పోస్టు ద్వారా పంపించాలని ప్రసాదరాజు కోరారు.

మరిన్ని పథకాలు జగన్‌తోనే సాధ్యం


17వ వార్డులో మాట్లాడుతున్న భోగయ్య

భీమవరం (ప్రకాశంచౌక్): వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితే పేదలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక 17వ వార్డులో వార్డు ఇన్‌చార్జి అఖండ భార్గవ రామశర్మ ఆధ్వర్యంలో ఈ రాష్ట్రానికి మళ్లీ జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల డిస్‌ప్లేను ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగరవేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కోడె యుగంధర్, మానేపల్లి నాగన్న బాబు, గంటా సుందర్ కుమార్, నల్లం రఘుబాబు, నల్లం రాంబాబు, మద్దుల కరుణాకర్, పాలపర్తి జోనా, చెల్లబోయిన సూర్య ప్రకాష్, పాలవెల్లి మంగ, బడుగు అశోక్, ముల్లి నరసింహమూర్తి, తుళ్లూరు చంటి, మెట్ట మురళి, పిల్లి ముసలయ్య, వేంద్ర జయరాం, నందమూరి ఆంజనేయులు, పెన్నాడ శ్రీను, మాదాసు రంగబాబు, కనుమూరి విజయదుర్గ, చిగురుపాటి రాజు, మోటిపల్లి విశ్వేశ్వరరావు, మాదిరెడ్డి శ్రీనివాస్, గుంటు ప్రభు, పైపూరి సూరిబాబు, బొత్స ధర్మ, ఉద్దరాజు రామకృష్ణ వర్మ, సర్వేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా చెక్కుల పంపిణీ


పెదఅమిరం పార్టీ కార్యాలయంలో బీమా చెక్కులు పంపిణీ చేస్తున్న పీవీఎల్

కాళ్ల: వైఎస్సార్ బీమా పథకం వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు స్పష్టం చేశారు. కాళ్ల మండలం పెదఅమిరం పార్టీ క్యాంపు కార్యాలయంలో మంగళవారం వైఎస్సార్ బీమా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉండి మండలం చెరుకువాడలో ఇటీవల అకస్మాత్తుగా మరణించిన సైదు ఏసు కుటుంబానికి వైఎస్సార్ బీమా పథకం ద్వారా రూ.5 లక్షల చెక్కును, చూడూరి వెంకటేశ్వరరావు కుటుంబానికి, వైఎస్సార్ బీమా పథకం ద్వారా రూ.లక్ష చెక్కును వారి కుటుంబ సభ్యులకు, మరో మూడు కుటుంబాల వారికి మంజూరైన చెక్కులు పీవీఎల్ నరసింహారాజు చేతుల మీదుగా అందజేశారు. చెరుకువాడ సర్పంచ్ కొండవీటి శివయ్య పాల్గొన్నారు.

మహిళపై లైంగిక దాడి

ఉండి: భర్తను వదిలి పుట్టింట నివాసం ఉంటున్న 46 ఏళ్ల మహిళపై ఆమె తమ్ముడి స్నేహితుడైన వ్యక్తి లైంగిక దాడికి ఒడిగట్టాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఓ మహిళ భర్తతో విబేధాల కారణంగా విడిపోయి ఉండిలోని ఇంటిలో ఆమె తన తమ్ముడు, కుమారుడితో జీవిస్తోంది. అదే ప్రాంతంలో మహిళ తమ్ముడి స్నేహితుడైన కేఎస్‌వీవీఎస్ ప్రదీప్‌కుమార్ తరచూ వారి ఇంటికి వస్తుండేవాడు. ఈ నెల 7వ తేదీ ఆదివారం రాత్రి 7 గంటలకు ప్రదీప్‌కుమార్ వివాహిత ఇంటికి వచ్చి ఆమెను తన కోరిక తీర్చాలని అడిగాడు. దానికి ఒప్పుకోకపోవడంతో ఆమెపై అత్యాచారం చేసాడు. దీనిపై బాధితురాలు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఏఎస్సై ఏ సూర్యనారాయణ కేసు నమోదు చేయగా ఆకివీడు రూరల్ సీఐ కే సత్యనారాయణ దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

మద్యం సీసాలు స్వాధీనం

పాలకోడేరు: పాలకోడేరు శివారు ఏఎస్ఆర్ నగర్‌లో మద్యం విక్రయిస్తున్న మల్లుల వీరాస్వామిని అరెస్టు చేసినట్టు పాలకోడేరు ఎస్సై నాళం శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. నిందితుడి వద్ద నుంచి రూ.1,950 విలువైన మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై తెలిపారు.

క్లుప్తంగా

అమ్మవారికి పసుపు కొమ్ముల అలంకరణ



భీమవరం (ప్రకాశంచౌక్): ధనుర్మాసాన్ని పురస్కరించుకుని జువ్వలపాలెం రోడ్డులోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో పద్మావతి అమ్మవారికి పసుపు కొమ్ములతో అలంకరించారు. భక్తులు అమ్మవార్లను దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

మోషేన్‌రాజును కలిసిన అడిషనల్ ఎస్పీ


మోషేన్‌రాజుతో అడిషనల్ ఎస్పీ భీమారావు

భీమవరం: జిల్లా నూతన అడిషనల్ ఎస్పీ వి.భీమారావు మంగళవారం సాయంత్రం శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజును భీమవరంలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు మొక్కను అందజేవారు. సందర్భంగా మోషేన్‌రాజు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. అడిషనల్ ఎస్పీ భీమారావుకు అభినందనలు తెలిపారు.

వైఎస్సార్ సీపీతోనే సామాజిక న్యాయం


పెన్నాడలో సంతకాలు చేస్తున్న ఎంపీపీ భూపతిరాజు చంటి రాజు, అధికారులు

పాలకోడేరు: నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ బోధించిన సామాజిక న్యాయానికి వైఎస్సార్ సీపీ కట్టుబడి ఉందని, మన ముఖ్యమంత్రి ఆ దిశగా పాలన సాగిస్తున్నారని ఎంపీపీ భూపతిరాజు చంటి రాజు పేర్కొన్నారు. విజయవాడలో అంబేడ్కర్ విగ్రహాన్ని, స్మృతి వనాన్ని నిర్మించారన్నారు. దీనికి మద్దతుగా మండలంలోని అన్ని పంచాయతీల్లో అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సంతకాలు చేశారు. ఎంపీడీవో కాకర్లమూడి నాగేంద్ర కుమార్, సర్పంచ్ చిల్లా అనూష, సత్యనారాయణ, విస్సాకోడేరు సర్పంచి బొల్లా శ్రీనివాస్, వైస్ ఎంపీపీ ఆదాడ లక్ష్మీ తులసి, పిల్లా శ్రీను, ఉప సర్పంచ్ కోరం వెంకన్న, మురపాక వాసు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ, బొల్లం గాంధీ పాల్గొన్నారు.

పెన్నాడలో వైద్య శిబిరం

పాలకోడేరు: పెన్నాడ సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ భూపతిరాజు చంటి రాజు మాట్లాడుతూ వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్పంచి చిల్లా అనూష సత్యనారాయణ, ఉప సర్పంచ్ కోరం వెంకన్న, వైస్ ఎంపీపీ ఆదాడ లక్ష్మీ తులసి, విస్సాకోడేరు సర్పంచ్ బొల్లా శ్రీనివాస్, ఎంపీటీసీలు ఆరేపల్లి పెద్ద వెంకటస్వామి బొల్లం గాంధీ పాల్గొన్నారు.

పింఛన్ల అందజేత


శృంగవృక్షంలో పింఛన్లు అందజేస్తున్న నేతలు

పాలకోడేరు: సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ నగదును రూ.3 వేలకు పెంచారని శృంగవృక్షం సర్పంచ్ జంగం సూరిబాబు అన్నారు. మంగళవారం పంచాయతీ కార్యాలయం వద్ద నూతనంగా మంజూరైన పింఛన్లు 45 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఉప సర్పంచ్ కలిదిండి ఆనందరాజు, ఎంపీటీసీ మాల్లుల సూర్య కళ, వీరవల్లి లక్ష్మణరావు, పెరిచర్ల కనకరాజు, సోము దుర్గాభవాని, చెలంకూరు సత్యనారాయణ పాల్గొన్నారు.

క్రీడలకు ప్రాధాన్యం

ఆకివీడు: క్రీడలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని పార్టీ జిల్లా యువజన కమిటీ ఉపాధ్యక్షుడు అంబటి రమేష్ చెప్పారు. మండలంలోని దుంపగడప వీవీ గిరి ప్రభుత్వ కళాశాల ఆవరణలో సంక్రాంతి క్రీడా పోటీల్లో భాగంగా క్రికెట్ పోటీలను రమేష్, ఎస్సై నాగబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘ పతాకాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి గేదల ధనూష్ ఆవిష్కరించారు. నాయకుడు అట్లూరి సంజయ్, డీవైఎఫ్ఐ నాయకులు బీ.రాంబాబు, రవితేజ, టీ తవిటినాయుడు పాల్గొన్నారు.

11 నుంచి క్రికెట్ పోటీలు

భీమవరం: స్థానిక రీయూనియన్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 11, 12, 13 తేదీల్లో ప్రముఖ సీనియర్ జట్లు మధ్య టోర్నమెంట్ డీఎన్నార్ కళాశాల గన్నాబత్తుల వారి క్రీడా మైదానంలో నిర్వహించనున్నట్టు నిర్వాహకులు గ్రంధి చల్లారావు, దండు శ్రీను తెలిపారు. జాతీయ క్రీడాకారులు, మాజీ రంజీ క్రీడాకారులు, క్రికెట్ క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు.